జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి గురువారం 21 మే 2026 సంపుటి : 16 సంచిక : 296 పేజీలు : 8 వెల : 1/- RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వారం రోజుల్లో భూసేకరణ ప్రారంభం

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డి





**పరిగి, మే 20 (ప్రజాజ్యోతి):**

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన భూసేకరణ పనులను త్వరితగతిన ప్రారంభించాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే బుధవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు, గత ఫిబ్రవరి నెలలో పరిగి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన అనుమతులు త్వరలోనే మంజూరు చేస్తామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పనుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌కు సంబంధించిన భూసేకరణ పనులు వారం రోజులలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే డా.టి.రామ్మోహన్ రెడ్డికి హామీ ఇచ్చినట్లు తెలిసింది.

## మొక్కజొన్న కొనుగోలు వేగవంతం చేయాలి

### ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా ముదిరాజ్



**తలకొండపల్లి,మే20 (ప్రజాజ్యోతి)**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నర్సింహా ముదిరాజ్,తలకొండపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు గట్ల కేశవరెడ్డితో కలిసి బుధవారం పరిశీలించారు.ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు.కొనుగోళ్లలో ఇబ్బందులు ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు.కొనుగోళ్ల ప్రక్రియలో జాప్యం చేస్తే చర్యలు తప్పవన్నారు.కొనుగోలు కేంద్రానికి అధికంగా మక్కలు వస్తుండడం,గోదాం చిన్నగా ఉండడంతో పెద్దది నిర్మించాలని రైతులు కోరారు.రైతులకు ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలన్నారు.మార్కెట్ యార్డ్ నుండి కాంటాలు,పడాలు అందించాలని సహకార సంఘం అధ్యక్షుడు వినిపించగా ఛైర్పర్సన్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అంజయ్య గుప్తా,సి.వెంకట్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి,సిబ్బంది విజేందర్ రెడ్డి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పేరిట డబ్బుల వసూలు

### - డబ్బుల జలిగ సంతోష్ అరెస్ట్

**మేడ్చల్, మే 20 (ప్రజాజ్యోతి):**



సీఎం పేరు, మంత్రుల పేర్లు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని మేడ్చల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో పేట్ బషీరాబాద్ ఏసీపీ శంకర్ రెడ్డి వివరాలను వెల్లడించారు... మెదక్ జిల్లా శివం పేటకు చెందిన సంతోష్ గుప్తా మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మునీరాబాద్ లో ఆర్.ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థ వ్యాపారికి ఫోన్ చేసి నేను సీఎం మనిషిని అంటూ మాట్లాడి మీ భూమిలో ఈ ప్రాబ్లం ఉంది మీ సమస్య పరిష్కరిస్తా నాకు 5 ఐదు విల్లాల అమ్మి నగదు నాకు ఇస్తే మంచిది వచ్చి కలవకుంటే మీ పని చేస్తా అంటూ సంతోష్ గుప్తా బెదిరించడంతో సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో అతనిపై నిఘా పెట్టి అదుపులోకి తీసుకొని అతని అరెస్టు చేసిన మేడ్చల్ పోలీసులు మీడియా ముందు ప్రవేశ పెట్టారు. మెదక్ జిల్లా శివం పేటకు చెందిన సంతోష్ గుప్తా పలు ప్రాంతాలలో నేను సీఎం రేవంత్ రెడ్డి పీఏని, పీసీసీ సభ్యుడిని అంటూ చలామణి అవుతూ వ్యాపారస్థులను, బెదిరిస్తూ డబ్బులు వసూల్ చేస్తున్నాడని బాదితుడి ఫిర్యాదు మేరకు అదుపులోకి తీసుకుని రిమాండ్ కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

### రూ. 8.36 కోట్ల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, మే 20, ప్రజా జ్యోతి :**


ఉప్పల్ నియోజకవర్గాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లే క్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి రామంతాపూర్, వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లలో పలు కీలక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ. 8.36 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులు స్థానిక ప్రజల దశాబ్దాల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలవనున్నాయి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్లు, డ్రైనేజీ, వర్షపు నీటి నిల్వలు, చెరువుల పరిరక్షణ, కాలనీల మౌలిక వసతుల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా వెంకట్ రెడ్డి నగర్‌లో రవీందర్ నగర్ వద్ద బాక్స్ కల్వర్ట్ నిర్మాణం, ఇందిరానగర్‌లో చిన్న చెరువు సమీపంలో భారీ బాక్స్ డ్రైన్ నిర్మాణం, నేతాజీ నగర్ స్టాం వాటర్ డ్రైన్ పాత రామంతాపూర్ ప్రాంతంలో ఎస్‌డబ్ల్యూ డ్రైన్ల పునర్నిర్మాణం, వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం వంటి ప్రధాన పనులు చేపట్టనున్నారు.అలాగే భవాని నగర్‌లో షెడ్ నిర్మాణం, పెయింటింగ్, ఫ్లోరింగ్ పనులు, అంబేద్కర్ సేవా సంఘంలో స్టోర్ రూమ్ నిర్మాణం, రాయజేంద్ర నగర్ శ్మశాన వాటిక ప్రహరీ గోడ మరమ్మతులు పెయింటింగ్, ఇందిరానగర్ ఈద్గా వద్ద వెయిటింగ్ హాల్ స్టోర్ రూమ్ నిర్మాణం సామాజిక మౌలిక వసతుల పనులు కూడా చేపట్టనున్నారు.రోడ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ మధురా నగర్ నుండి వివేక్ నగర్ వరకు సీసీ రోడ్డు నిర్మాణం, సాయి రామ్ కాన్వెంట్ స్కూల్ నుండి యాదయ్య హోటల్ వరకు సీసీ రోడ్డు, రామ్ రెడ్డి నగర్‌లో పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణం, సాయి కృష్ణ కాలనీలో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.ముఖ్యంగా వాసవి నగర్ నుండి ఎస్టీపీ వరకు చేపట్టనున్న బాక్స్ డ్రైన్ నిర్మాణానికి రూ. 1.99 కోట్లు, ఇందిరానగర్ చిన్న చెరువు సమీపంలోని బాక్స్ డ్రైన్‌కు రూ. 98 లక్షలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కోట్ల రూపాయల నిధులు కేటాయించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ "ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం అని ప్రతి కాలనీకి అవసరమైన మౌలిక వసతులు అందించేందుకు కట్టుబడి ఉన్నాం. అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం"అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కిన ఎస్సై నందిత, కానిస్టేబుల్ విజయ్

**బోయినపల్లి, మే 20 (ప్రజా జ్యోతి):**





బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై కిరణ్ నందిత, కానిస్టేబుల్ విజయ్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఓల్డ్ బోయినపల్లికి చెందిన అభిషేక్ అనే యువకుడు ప్రేమ వివాహం చేసుకోవడంతో కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. ఈ క్రమంలో తండ్రిపై దాడి చేసిన ఘటనపై బోయినపల్లి పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసి అభిషేక్‌ను రిమాండ్‌కు తరలించారు. అనంతరం ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌కు హాజరై సంతకం చేయాలని కోర్టు ఆదేశించింది.అయితే స్టేషన్‌కు హాజరవుతున్న అభిషేక్‌ను రోజంతా స్టేషన్‌లోనే కూర్చోబెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ సమస్య నుంచి ఉపశమనం కల్పిస్తామని చెప్పి కానిస్టేబుల్ విజయ్ తొలుత రూ.10 వేల లంచం తీసుకున్నట్లు ఏసీబీ విచారణలో తేలింది.అనంతరం ఎస్సై నందితకు రూ.15 వేలివ్వాలని చెప్పగా, ఆమె మాత్రం రూ.30 వేల లంచం డిమాండ్ చేసినట్లు సమాచారం.దీంతో విసిగిపోయిన బాధితుడు అభిషేక్ రెండు రోజుల క్రితం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల మేరకు బుధవారం మధ్యాహ్నం ఎస్సై నందితను కలిసి డబ్బులు తీసుకొచ్చానని చెప్పాడు. ఆమె సూచనతో బాధితుడు రూ.30 వేల నగదును ఆమె ద్విచక్ర వాహనంలో ఉంచి తాళాలు అప్పగించాడు.ఈ సమయంలో ముందస్తుగా వల పన్నిన ఏసీబీ అధికారులు బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎస్సై నందిత, కానిస్టేబుల్ విజయ్‌ను అదుపులోకి తీసుకున్నారు. వాహనంలో ఉన్న రూ.30 వేల నగదు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. గురువారం వారిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లలో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు డీఎస్పీ శ్రీధర్ సూచించారు.

## వర్షాకాలానికి ముందే బాక్స్ డ్రైన్స్ పనులు పూర్తి చేయాలి

- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని చంపాపేట్ డివిజన్ పద్మా నగర్ కాలనీలో పెండింగ్‌లో ఉన్న బాక్స్ డ్రైన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. స్థానిక కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ప్రాంతాన్ని పరిశీలించిన ఆయన, రాబోయే వర్షాకాలానికి ముందే డ్రైనేజ్ పనులు పూర్తి చేసి, దెబ్బతిన్న మ్యాన్ హోల్స్ స్థానంలో కొత్తవాటిని నిర్మించాలని సూచించారు. పద్మా నగర్, పద్మా ఎంక్లేవ్, ఉదయ్ నగర్, గూండా ఎంఆర్ఆర్ కాలనీలకు అనుసంధానమయ్యే ట్రంక్ లైన్ పూర్తైతే వర్షపు నీరు, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గండికోట శ్రీనాథ్, కృష్ణమాచారి, చీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్‌లో రాజ్ కోట బిర్యానీ సెంటర్ ప్రారంభోత్సవం

- మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** నాగోల్ డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన రాజ్ కోట బిర్యానీ సెంటర్ ను తాజా మాజీ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా యువత స్వయం ఉపాధి వైపు ముందుకు రావడం అభినందనీయమని పేర్కొంటూ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారాన్ని విజయవంతంగా కొనసాగించాలని యాజమాన్యానికి సూచించారు. అనంతరం యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వినోద్ యాదవ్, నరేష్ యాదవ్, రాము గౌడ్, సంతోష్ కుమార్, శివ కుమార్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ రెడ్డికి సన్మానం

శాలువ కప్పి సన్మానించిన మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్



**కొత్తూర్ మే 20 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నూతనంగా ఎన్నికైన ఎల్లారం శేఖర్ రెడ్డిని షాద్ నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో శాలువ కప్పి మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..మండల అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన శేఖర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మండలంలో మరింత బలోపేతం అవుతుందని మాజీ ఉపసర్పంచ్ రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## భజరంగ్ దళ్ కార్యకర్తలు ముందస్తు అరెస్ట్

- శివకుమార్ చారి,అరవింద్ మీర్జా,సందీప్ సింగ్ లను అరెస్టు చేసి స్టేషన్ కు తరలింపు







**కొత్తూర్ మే 20 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర గోరక్షణ విభాగం పిలుపు మేరకు హైదరాబాద్ లోని మోతినగర్, బబ్బు గూడ ఆవుల సంత బంద్ ను చేపట్టింది.బంద్ కు వెళ్తున్న కొత్తూరు భజరంగ్ దళ్ కార్యకర్తలు శివకుమార్ చారి,అరవింద్ మీర్జా,సందీప్ సింగ్ లను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.రానున్న బక్రీద్ పండుగ నేపథ్యంలో బబ్బు గూడ ఆవుల సంతలో జరుగుతున్న ఆవుల క్రయ, విక్రయాల్ని తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.గోవులను రక్షించే వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్న తీరును చూస్తే సిగ్గుచేటు పబ్లిక్ గా కూరగాయల దుకాణాల వలె గోమాంసాన్ని విక్రయిస్తున్న గాని పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన గాని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా ధర్మరక్షణకై పాల్పడుతున్న బజరంగ్దళ్ కార్యకర్తలపై గోవుల రక్షణ సమితి కార్యకర్తల పై జరుగుతున్న ఈ చర్యలకు మేము సిగ్గుపడుతున్నానని వెల్లడించారు.

## యువతలో నాయకత్వ వికాసానికి వేదిక

- వికారాబాద్‌లో యూత్ పార్లమెంట్, పెయింటింగ్ పోటీలు





**వికారాబాద్ ప్రతినిధి, మే 20(ప్రజా జ్యోతి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో నిర్వహిస్తున్న యూత్ అండ్ స్పోర్ట్స్ వీక్ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మే 18 నుంచి 23 వరకు జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా, బుధవారం (మే 20) అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏటీసీ), వికారాబాద్‌లో యువత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. యూత్ లీడర్షిప్ సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన యూత్ పార్లమెంట్ తో పాటు పెయింటింగ్ పోటీలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను వెలికితీసే విధంగా ఆకట్టుకున్నాయి. యువత సామాజిక అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తపరచడంలో చురుకుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ అధికారి, ఏటీసీ సిబ్బంది, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారులు హాజరై యువతను ప్రోత్సహించారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి ఎం.ఏ. సత్తార్ మాట్లాడుతూ, యువతలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడమే ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్ నాయకులను తయారు చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

# భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ వ్యవస్థ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఐఎవ్ రూ.30 లక్షల నిధులతో సర్పంచ్ గబ్రు చౌహన్ ఆధ్వర్యంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- రెడ్డి కాలనీలో తీరనున్న మురికినీటి సమస్య
- ఎమ్మెల్యేకు,సర్పంచ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు







**కొత్తూర్ మే 20 (ప్రజా జ్యోతి):** నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో స్థానికులను వేధిస్తున్న డ్రైనేజీ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేపడుతున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.బుధవారం నందిగామ మండలం సిడి తాండ గ్రామపంచాయతీ పరిధిలోని అయ్యప్ప టెంపుల్ (రెడ్డి) కాలనిలో బుధవారం సర్పంచ్ గబ్రు చౌహాన్ ఆధ్వర్యంలో ఐఎవ్ రూ.30 లక్షల రూపాయల వ్యయంతో అండర్ డ్రైనేజీ పైపులైన్ పనులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇందుకు సంబంధించి కొత్త పైపులైన్ల వ్యవస్థ ఏర్పాటు పనులను వేగవంతం చేశామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా రెడ్డి కాలనీ వాసుల కల తీర్చిన ఎమ్మెల్యే కు సర్పంచ్ గబ్రు చౌహాన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దేపల్లె కుమార్ గౌడ్,సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణ,ఉపసర్పంచ్లు రవీందర్ నాయక్,వెంకటేష్ గౌడ్,డైరెక్టర్ రూప్ సింగ్, నందిగామ మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్,మాజీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, మాజీ సర్పంచులు కావలి కృష్ణ,రాజు నాయక్,ఆకుల జ్ఞానేశ్వర్,వార్డ్ సభ్యులు బుజ్జి శంకర్ నాయక్,శాంతి శ్రీను నాయక్,నాగేష్ నాయక్,పత్తి శ్రీను నాయక్,రాజేష్,మండల కాంగ్రెస్ పార్టీ నేతలు,విజయ్,తాండ వాసులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో మహిళా సాధికారతకు మరో ముందడుగు

- కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లి, మే 20 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ట్రస్ట్ వ్యవస్థాపకులు కుమారస్వామి ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇటువంటి ఉచిత శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. నేటి పోటీ ప్రపంచంలో మహిళలు కేవలం కుటుంబ బాధ్యతలకే పరిమితం కాకుండా నైపుణ్యాలను పెంపొందించుకుని స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "సమర్థ్" వంటి పథకాల ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పిస్తూ ఉపాధి అవకాశాలను పెంచుతున్నదని తెలిపారు. ముఖ్యంగా కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందే అవకాశం కలుగుతుందని, కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. అనంతరం శిబిరంలో శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వివిధ రకాల దుస్తులను పరిశీలించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి ప్రతిభను, సృజనాత్మకతను ప్రత్యేకంగా అభినందించారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసి వారిలో మరింత ఆత్మవిశ్వాసం పెంపొందేలా ప్రోత్సహించారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబానికి అండగా నిలిచి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. సమాజ సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ట్రస్ట్ సభ్యుల సేవలను కూడా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, మహిళలు, స్థానిక ప్రముఖులు, డివిజన్ బీజేపీ నాయకులు రఘురాం, వినోద్ గౌడ్, సూరిబాబు, ప్రేమ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఎన్డీపీ కి లైన్ క్లియర్

- ఎంఎంసీ నుండి నిధులు మంజూరు
- ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి డీసీసీ ప్రెసిడెంట్ వజ్రేష్ యాదవ్ కు ధన్యవాదాలు,
- మాజీ మేయర్ అజయ్ యాదవ్, తుంగతుర్తి రవి,



**ఉప్పల్, మే 20, ప్రజా జ్యోతి :** ఎస్ ఎన్ డి పి పనులు క్లియర్ గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎస్ఎన్డీపీ పనులకు ఎట్టకేలకు లైన్ క్లీయర్ అయ్యింది.బోడుప్పల్ మాజీ మేయర్ చొరవతో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని స్టాండింగ్ కౌన్సిల్ తీర్మానం చేయించి నిధులను మంజూరు చేయాడంతో పనులు ప్రారంభం కానున్నాయి. బుధవారం నాడు మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డిని బోడుప్పల్ మాజీ మేయర్ బృందం కలిసింది.ఈ సందర్భంగా మాజీ మేయర్ అజయ్ యాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ గవర్నమెంట్ లో 110 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభం అంటూ హడావుడి చేశారే కానీ పనులకు అతిగతి లేకుండా పోయింది.దీంతో పనులు ఎక్కడికక్కడ అగిపోయాయి, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అజయ్ యాదవ్ పట్టుపట్టి మరీ ఈ నిధులు మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోడుప్పల్ సర్కిల్ ప్రజలకు వర్ష కాలంలో వరద బాధలు తీర్చేందుకు గాను ఎస్ఎన్డీపీ నిధులు మంజూరు చేయాడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు కు ఎంఎంసీ కమిషనర్ ప్రత్యేక అధికారి వినయ కృష్ణ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,బీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కుంభం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటరెడ్డి నగర్ డివిజన్ సమస్యలపై తక్షణమే స్పందించిన అధికారులు






**ఉప్పల్, మే 20, ప్రజా జ్యోతి :** యువనాయకుడు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ వెంకటరెడ్డి నగర్ డివిజన్‌లోని పలు ప్రజా సమస్యలను నేరుగా హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఒ ఎస్ బి మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి, వారికి ఒక మెమోరాండం సమర్పించారు. డ్రైనేజీ సమస్యల పరిష్కారం: డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ రిపేర్ చేయడం, విరిగిన పాత కవర్ల స్థానంలో కొత్త మ్యాన్‌హోల్ కవర్లను ఏర్పాటు చేయడం. కొత్త పైప్‌లైన్ నిర్మాణం డివిజన్‌లో కొత్త పైప్‌లైన్ వేయాలని కోరుతూ, దానికి సంబంధించిన ఎస్టిమేషన్ (అంచనా) సిద్ధం చేస్తే... పై అధికారులు మంత్రి వద్ద నుండి త్వరితగతిన అప్రూవల్ తీసుకొస్తానని అరుణ్ పటేల్ అధికారులకు హామీ ఇచ్చారు.అరుణ్ పటేల్ చొరవతో కదిలిన యంత్రాంగం యువనాయకుడు అరుణ్ పటేల్ గారు సమస్యలను వివరించిన వెంటనే అధికారులు సానుకూలంగా స్పందించారు. డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ లోపల ప్లాస్టరింగ్ పనులు కొత్త మ్యాన్‌హోల్స్ కవర్లు వేసే ప్రక్రియను యుద్ధప్రతిపాదికన ప్రారంభించారు ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుంటూ మాట ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభశీ అయ్యేలా చూసిన యువనాయకుడు ఆకారపు అరుణ్ పటేల్ కు తక్షణమే స్పందించిన అధికారులకు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలియచేసారు.

## ఓరల్ హైజీన్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల అనర్థాలు

- ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా



**హైదరాబాద్, మే 20 (ప్రజా జ్యోతి) :** ఓరల్ హైజీన్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల ఆరోగ్య పరంగా ఎన్నో అనర్థాలు వాటిల్లుతాయని ప్రముఖ దంత వైద్య నిపుణురాలు డాక్టర్ సోనియా దత్తా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ చాలా మంది పంటి నొప్పి తీవ్రంగా మారేంత వరకు సమస్యను గుర్తించకుండా అలాగే వదిలేస్తుంటారని అన్నారు. అయితే పంటి సమస్యలు లోలోపలే పెరిగి పెద్దదవడంపై దంత వైద్య నిపుణులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. పిప్పి పళ్ళు, చిగుళ్ళ వ్యాధుల వంటి చాలా సమస్యలు ప్రారంభంలో ఎలాంటి నొప్పి లేదా బయటకు కనిపించే లక్షణాలు లేకుండానే మొదలవుతాయని అన్నారు. దీనివల్ల చాలా మంది డాక్టర్ దగ్గరకు వెళ్లడాన్ని వాయిదా వేస్తూ ఉంటారని తెలిపారు. ఈ అలసత్వం వల్ల చిన్న సమస్యలే కాస్తా పెద్దవిగా మారి, పేషెంట్ గుర్తించే లోపే పళ్ళు తీవ్రంగా దెబ్బతింటున్నాయని అన్నారు. ఐడిఏ గుర్తింపు పొందిన వనమూలికలతో కూడిన డాబర్ రెడ్ వంటి టూత్ పేస్ట్ తో దంత సమస్యలకు చెక్ పెట్టొచ్చని చెప్పారు.

# వేసవికాలం వడదెబ్బను రక్షించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు

- ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున బయటికి రావద్దు
- తప్పనిసరి అయితేనే బయటికి వెళ్లాలి
- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి.స్వర్ణ కుమారి

**ఇబ్రహీంపట్నం మే 20 ప్రజాజ్యోతి:** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి, జిల్లా ప్రజలు వేసవి ఎండల నుండి రక్షించుకొనుటకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియా చేయడం జరిగినది. ప్రస్తుతం ఎండల తీవ్రత అధికంగా వుంది కావున ఉదయం 10 గంటలు దాటిందంటే సూర్యుడు భగభగ మండిపోతున్నాడు. ఈ వేడి మరియు వడగాలుల నుండి రక్షించుకోకుండా ఏమాత్రం అలసత్వం వహించిన ఆసుపత్రి పాలు కావడం లేదా ప్రాణాంతకం కావచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఎండ వేడి నుండి వడగాలుల నుండి రక్షించుకొనుటకు జాగ్రత్తలు పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు మరియు గర్భిణీ మహిళలు జాగ్రత్తగా ఉండాలి. ఎండ తీవ్రత మరియు వడగాలులు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరు వడగాలుల నుండి ఎండ వేడిమి నుండి రక్షించుకోవడం, తగు జాగ్రత్తలు పాటిస్తూ తమను తాము రక్షించుకోవడం అత్యంత అవసరం.

**తీసుకోవలసిన జాగ్రత్తలు....**

ప్రతిరోజు క్రమం తప్పకుండా ఎక్కువ నీరు తాగాలి. రోజుకు కనీసం నాలుగు నుంచి ఐదు లీటర్ల నీరు తాగాలి...

నీరు, పళ్ళ రసాలు, కొబ్బరి నీళు ,, మజ్జిగ, ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి...లేత వర్ణము తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి...



పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి..

శుభ్రంగా రెండు పూటలా స్నానం చేయాలి...

మితంగా భోజనం చేయాలి...

ఇంట్లో కిటికీలు తెరిచి ఉంచాలి...

ఫ్యాన్ వేసి ఇంటిలో చల్లగా ఉంచుకోవాలి...

బయట తిరిగి వచ్చిన వెంటనే కొద్దిసేపు నీడలో కూర్చోవాలి... దీంతో శరీరం చల్లబడడంతో పాటు శరీరంలోని అవయవాలు కూడా చల్లబడుతాయి. ఎండలో తిరిగిన వారు కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు నీడలో సేద తీరిన తర్వాత స్వచ్ఛమైన నీరు తాగాలి.

బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.

సూర్య రష్మి ఎక్కువగా ఉన్న సమయంలో బయట తిరగకపోవడం మంచిది. ఒకవేళ వెళ్లాల్సి వస్తే టోపీ, స్కార్ఫ్ వంటివి వాడాలి. వదులైన కాటన్ దుస్తులు ధరించాలి.

బయటకు వెళ్లినప్పుడు వెంట త్రాగునీటి వాటర్ బాటిల్ తీసుకొని వెళ్ళాలి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండ వేడిమి ఎక్కువగా ఉంటుంది కాబట్టి బయటకు వెళ్లకపోవడమే మంచిది. రోడ్లమీద లభించే చల్లని రంగు పానీయాలు తాగరాదు. మాంసాహారం తగ్గించాలి మద్యం సేవించరాదు. నలుపు దుస్తులు, మందంగా ఉన్న దుస్తులు ధరించరాదు.

**వడదెబ్బకు గురి అయిన వ్యక్తికి చేయాల్సిన ప్రథమ చికిత్స...**

1.వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చాలి.

2.చల్లని నీటిలో ముంచిన తడి గుడ్డతో శరీరం తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలి.

3.ఫ్యాను గాలి లేదా చల్లని గాలి తగిలేలా ఉంచాలి

4.ఉప్పు కలిపిన మజ్జిగ కానీ లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణం కానీ త్రాగించాలి.

5.వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదు.

6.వీలైనంత త్వరగా దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి తరలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి. స్వర్ణ కుమారి, జిల్లా ప్రజలకు సూచించారు.

# ఉచిత విద్య, వైద్యం ప్రతి పేద కుటుంబానికి అందాలి

- నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి
- రైతు సంక్షేమంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
- సామాజిక న్యాయం కోసం టిఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన నిరంతర పోరాటం
- తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు కుమ్మరి శివకుమార్

**మొయినాబాద్, మే 20 (ప్రజా జ్యోతి):** సమాజంలోని ప్రతి పేద కుటుంబానికి ఉచిత విద్య, ఉచిత వైద్యం అందేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు కుమ్మరి శివకుమార్ అన్నారు. టిఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి అనేది కేవలం నగరాలకు మాత్రమే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల వరకు విస్తరించాలని పేర్కొన్నారు. ప్రస్తుతం నిరుద్యోగ సమస్యతో యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, యువతకు సరైన ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేట్ రంగ సంస్థల్లో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని పేర్కొంటూ రైతులకు నాణ్యమైన విత్తనాలు,



ఎరువులు, సాగునీరు, 24 గంటల విద్యుత్, పంటలకు గిట్టుబాటు ధరలు అందించాలని కోరారు. రైతు సంక్షేమాన్ని బలోపేతం చేస్తేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

అలాగే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలకు సామాజిక న్యాయం అందించేందుకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని సూచించారు. ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన తెలంగాణ సాకారం అవుతుందని అన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక సమానత్వం, యువత భవిష్యత్ కోసం టిఆర్ఎస్ తెలంగాణ రక్షణ సేన ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తుందని కుమ్మరి శివకుమార్ స్పష్టం చేశారు.

# నెలలు గడుస్తున్న బీటీ రోడ్డు వేయరా ?

- దుమ్ము ధూళితో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు
- శంషాబాద్ మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్
- శంషాబాద్ నర్కుడ రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని కోరుతూ బిఆర్ఎస్ నాయకులు ఆందోళన, ధర్నా



**రాజేంద్రనగర్, మే 20 (ప్రజా జ్యోతి):** నెలలు గడుస్తున్న బీటీ రోడ్డు వేయరా అని శంషాబాద్ మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శంషాబాద్ నుండి నర్కుడ వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ పనులలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బుధవారం నర్కుడలో షాబాద్ నరుకుడా రోడ్డుపై టిఆర్ఎస్ నాయకులు బయట నుంచి ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్ పాత్ లను తొలగించి రోడ్డు విస్తరణలో కంకర వేసి బీటీ రోడ్డు వెయ్యకపోవడంతో వాహనదారులకు దుమ్ము దులితో ఎంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ఆరు నెలలుగా రోడ్డు పనులు చేపట్టకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ పనులు త్వరగా చేపట్టాలని కోరారు. గత రెండు రోజుల క్రితం ఈ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆలస్యంపై జిహెచ్ఎంసి కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి రోడ్డు పనులు చేయకపోతే ఆందోళన చేస్తామని హెచ్చరించడం జరిగిందన్నారు. దీనిపై అధికారులు వెంబడే స్పందించి రోడ్డు విస్తరణ పనులు చేయడం జరిగిందన్నారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించే వరకు రోడ్డు విస్తరణ పనులు జరగలేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళు తెరిచి అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సబితా ఇంద్రారెడ్డి మాట్లాడిన వ్యాఖ్యలపై తప్పుడు ప్రచారం చేస్తూ మాట్లాడుతున్నారని, సబితా ఇంద్రారెడ్డిని మాట్లాడే అర్హత వారికి లేదన్నారు సహించే లేదని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య ముదిరాజ్, నాయకులు మంచెర్ల మోహన్ రావు, రాజశేఖర్ గౌడ్, గౌస్



పాషా, ప్రసాద్ గౌడ్, మహేష్ యాదవ్, శ్రీకాంత్, శ్రీశైలం, కుమార్ గౌడ్, గోపాల్, శ్రీశైలం, వినోద్, కూరగాయల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### గోరక్ష కార్యకర్తల అక్రమ అరెస్టులు...

# ప్రజాస్వామ్య హక్కుల అణచివేతపై ఆగ్రహం

**బాలానగర్, మే 20 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బబ్బుగూడ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ గోవుల తరలింపులు, గోవధం, అక్రమ క్రయవిక్రయాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న "చలో బబ్బుగూడ" కార్యక్రమానికి పిలుపునిచ్చిన గోరక్ష కార్యకర్తలను పోలీసులు తెల్లవారుజామునే అదుపులోకి తీసుకోవడం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. బుధవారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో కార్యకర్తలను వారి ఇళ్ల వద్ద నుంచే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి, ముందుగా సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం అక్కడి నుండి కుల్సుంపుర పోలీస్ స్టేషన్‌కు మార్చినట్లు సమాచారం. అరెస్టు అయిన వారిలో కంచి మహేందర్, కృష్ణా గౌడ్, భార్గవ్ గౌడ్, హరి ప్రసాద్, విజయ్, గోగికర్ రోహిత్ ఉన్నారు. ఈ సందర్భంగా గోరక్ష కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేయడానికి వచ్చిన గోభక్తుల గొంతును ప్రభుత్వం, పోలీసులు అణిచివేయాలని ప్రయత్నించడం ఖండనీయమని పేర్కొన్నారు. గోవుల రక్షణ కోసం పోరాడుతున్న వారిపై ఈ విధమైన అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని, గోమాత సంరక్షణ కోసం తమ ఉద్యమం మరింత ఉధృతంగా కొనసాగుతుందని కార్యకర్తలు స్పష్టం చేశారు."గోమాత రక్షణ కోసం మా పోరాటం ఆగదు... కొనసాగుతుంది"




## ఇందిరా నగర్ ట్రంక్ లైన్ లో పూడికతీత చేపట్టాలి


- జోనల్ కమిషనర్ కు వినతిపత్రం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్,



**ఉప్పల్, మే 20, ప్రజా జ్యోతి :** ఇందిరానగర్ లోనీ ట్రంక్ లైన్ లలో పూడిక ఏర్పడిందని తక్షణమే పూడిక తీత పనులు చేపట్టాలని అలాగే పాడైన మ్యాన్ హోల్స్ ను రిపేర్ చేయాలని ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్తా ఐఏఎస్ కు వినతిపత్రం అందజేసిన బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్. ఈ కార్యక్రమంలో కట్ట బుచ్చన్న గౌడ్ గణేష్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ఎస్ యుఐ నియోజకవర్గం అధ్యక్షునిగా ఆయాన్ పటేల్

- ఎమ్మెల్యే చేతుల మీదుగా నియామక పత్రం అందజేత



**ఇబ్రహీంపట్నం మే 20 ప్రజాజ్యోతి:** ఎన్ఎస్ యుఐ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధ్యక్షునిగా ఆయాన్ పటేల్ నియామకం. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆయా మండల అధ్యక్షులను, మున్సిపల్ డివిజన్ల అధ్యక్ష కార్యదర్శుల నియామకాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా బుధవారం ఎన్ఎస్యుఐ నియోజకవర్గం అధ్యక్షునిగా మహమ్మద్ అయాన్ పటేల్ను నియమిస్తూ, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా అయాన్ పటేల్ కు ధ్రువపత్రం అందించారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను శ్రద్ధతో సమర్థవంతంగా నెరవేరుస్తానని, నమ్మకాన్ని వమ్ము చేయనని అయాన్ పటేల్ అన్నారు.

## ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసర పరిస్థితుల్లోనే బయటకు రావాలి కేతిరెడ్డిపల్లి 9వార్డు సభ్యులు కడియాల ప్రవీణ్



**మొయినాబాద్, మే 20 (ప్రజా జ్యోతి):** ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఎండల తీవ్రత కారణంగా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కేతిరెడ్డిపల్లి 9వ వార్డు సభ్యులు కడియాల ప్రవీణ్ సూచించారు. మధ్యాహ్న సమయంలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో అత్యవసర పనులు ఉంటేనే ప్రజలు బయటకు రావాలని ఆయన కోరారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. తీవ్రమైన ఎండల వల్ల వడదెబ్బలు, నీరసం, ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలు ఎక్కువగా నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, బయటకు వెళ్లేటప్పుడు గొడుగులు లేదా తల కప్పుకునే వస్త్రాలు ఉపయోగించడం మంచిదని సూచించారు. అలాగే రైతులు, కూలీలు, కార్మికులు మధ్యాహ్న వేళల్లో పని చేయకుండా ఉదయం లేదా సాయంత్రం సమయంలో పనులు నిర్వహించుకోవాలని అన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం మరియు వైద్యశాఖ సూచనలు తప్పకుండా పాటించాలని కడియాల ప్రవీణ్ కోరారు.

## సహకార బ్యాంకుల పాలకవర్గాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి

బిజెపి పార్టీ 53,56 డివిజన్ల అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి డిమాండ్



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 20 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పిఎసిఎస్),సహకార బ్యాంకుల పాలకవర్గాలకు వెంటనే ప్రజాస్వామ్యబద్ధంగా ప్రత్యక్షంగా ఎన్నికలు నిర్వహించాలని కోరుతూ బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా సహకార అధికారి ( బి సి ఓ ) కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి 53, 56 డివిజన్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహా రెడ్డి,సహకార బ్యాంకు వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు వద్దగోని పాపయ గౌడ్,బాచిగళ్ళ రమేష్,కొంద్రు పురుషోత్తం పాల్గొని రైతులతో కలసి తమ గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదేళ్ల పదవీకాలం ముగిసి ఏడాది గడుస్తున్నా కొత్త ఎన్నికలు నిర్వహించకుండా పాత పాలకవర్గాలను రద్దు చేసి నామినేటెడ్ వ్యక్తులతో అడ్హాక్ కమిటీలతో నడపడం సహకార వ్యవస్థకే గొడ్డలిపెట్టు అని మండిపడ్డారు. నామినేటెడ్ పద్ధతి సరికాదని, వెంటనే పారదర్శకంగా ఎన్నికలు జరపాలని గౌరవ హైకోర్టు ఆదేశించినా ప్రభుత్వం కాలయాపన చేయడం కోర్టు ధిక్కరణే అవుతుందని స్పష్టం చేశారు. సహకార రంగంపై ఆధారపడిన 30 లక్షల మంది సభ్యులు, ముఖ్యంగా రైతు కుటుంబాల సంక్షేమం కోసం, రుణాలు సకాలంలో అందడం కోసం వెంటనే ఎన్నికలు నిర్వహించే వరకు బీజేపీ పోరాడుతుందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల ప్రేమ్, మైలారం బాబు, నందగిరి సురేష్, సింగిరెడ్డి రాంరెడ్డి, యటెల్లి శేఖర్ రెడ్డి, గుండా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి పాముల శ్రీనివాస్

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్



**కొత్తూర్ మే 20 (ప్రజా జ్యోతి):** కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు పాముల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. షాద్ నగర్ పట్టణంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ నేతృత్వంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్,మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో "గో టు విలేజ్"

**తలకొండపల్లి,మే 20 ( ప్రజాజ్యోతి):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు విద్యా,సంస్థగత నిర్మాణం,జెండా ఆవిష్కరణల కోసం మాదిగ పల్లెల్లోకి ప్రతి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు వెళ్లి అక్కడి మాదిగ యువతను చైతన్యం చేసే విధంగా ముందుకు సాగాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు.బుధవారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తుడుం శ్రీను మాదిగ అధ్యక్షతన జరిగిన తలకొండపల్లి మండల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ హాజరై మాట్లాడుతూ...ఎస్సీల వర్గీకరణ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో 30ఏళ్లు పోరాటం చేసి వర్గీకరణ సాధించుకున్నామని ఈ సాధించుకున్న వర్గీకరణ ఫలాలను మన జాతి బిడ్డలు అందిపుచ్చుకునేలా వారిని చైతన్యం చేయడం కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఇచ్చిన కార్యచరణలో భాగంగా గో టు విలేజ్ మాదిగ పల్లెలకు తరలిరండి అనే కార్యక్రమం ఈనెల 25న మొదలై జూలై 05 వరకు జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇంజం వెంకటస్వామి మాదిగ విజ్ఞప్తి చేశారు.అలాగే గతంలో తలకొండపల్లి మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు నూతన కమిటీల నిర్మాణం జరిగిందని అలాగే ఎక్కడైతే గ్రామాలలో నూతన కమిటీలు నిర్మాణం జరగలేదో అక్కడ ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల గ్రామ కమిటీలు నిర్మాణం చేయాలని సూచించారు.ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఇతర గ్రామాలలో దిమ్మల నిర్మాణం జరగలేదో అక్కడ నూతన గద్దె నిర్మాణాలు చేసి ఏదైతే మాదిగలకు పండుగ దినోత్సవం అయినా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం జూలై 7న 32వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రతి గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణలు జరిపించి ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని



పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, మవీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు పెరుమాండ్ల నారాయణ,ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి ఏదుల శరత్ చంద్ర, నాయకులు దర్వుల గోపాల్, పెరుమాండ్ల జంగయ్య, పోతుగంటి కృష్ణ,సొల్లు రాజు, ఉపేందర్, మహేష్, మల్లేష్, జగన్ రాజు, రమేష్ ,గణేష్, శివ, ఈశ్వర్, రవి తదితరులు పాల్గొన్నారు..

# అల్వాల్ లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

**– రాష్ట్ర అభివృద్ధి, ప్రజా హక్కుల పరిరక్షణే లక్ష్యం : తాండ్ర శ్రీనివాస్ రావు**

**అల్వాల్, మే 20 (ప్రజాజ్యోతి):** అల్వాల్ సర్కిల్ వద్ద ఐజి విగ్రహం సమీపంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, యువత హాజరై ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు తాండ్ర శ్రీనివాస్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజా హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సమాజంలో యువత బాధ్యతాయుతంగా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని సూచించారు.

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటంతో పాటు సామాజిక న్యాయం సాధన కోసం సంస్థ కట్టుబడి పనిచేస్తోందని నాయకులు పేర్కొన్నారు. గ్రామీణ స్థాయి నుంచి పట్టణ ప్రాంతాల వరకు ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు అండగా నిలవడమే తెలంగాణ రక్షణ సేన ప్రధాన ధ్యేయమని వెల్లడించారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల కోటేశ్వరరావు, ప్రశాంత్ చారి, పుసకూరి శ్రీకాంత్ రావు, మేక లలిత యాదవ్, శశిధర్, పడాల మనోజ్, శోభన్, పుల్లూరు శ్రీనివాస్ రావు, విజయలక్ష్మి, పద్మజ, అఖిలేష్ రెడ్డి, రాంరెడ్డి, జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ రక్షణ సేనకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ తెలంగాణ రక్షణ సేనను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సంకల్పించారు.

# బ్లూ బర్డ్స్ కాలనీలో నూతన సీసీ రోడ్ల ప్రారంభం







**– మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ కృషితో కాలనీలో మెరుగైన మౌలిక వసతులు**

**అల్వాల్, మే 20 (ప్రజా జ్యోతి):** అల్వాల్ సర్కిల్ పరిధిలోని తుర్కపల్లి 190 డివిజన్ బ్లూ బర్డ్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు కాలనీవాసులకు అందుబాటులోకి వచ్చాయి. రహదారుల నిర్మాణంతో కాలనీలో రాకపోకలు సులభతరమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రత్యేకంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మరియు మచ్చ బొల్లారం డివిజన్ మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలు ఇప్పుడు పూర్తిగా పరిష్కారమయ్యాయని స్థానికులు పేర్కొన్నారు. వర్షాకాలంలో బురదమయంగా మారిన రోడ్ల వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారమని, ప్రస్తుతం నూతన సీసీ రోడ్ల నిర్మాణంతో కాలనీ రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం నిజమైన ప్రజాసేవ అని తెలిపారు. ముఖ్యంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ స్థానిక సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. కాలనీ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అందిస్తున్న సహకారం కూడా ప్రశంసనీయమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు పూర్తవడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు శాలువాలతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి కాలనీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరారు.

ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు ఆచార్యకుమార్, అజిత్ కుమార్ సింగ్, శ్రీనివాస్ సింగ్, దేవ్‌రాజ్, హరీందర్ సింగ్, దయాకర్ రెడ్డి, హనుసరి, బాల్‌రెడ్డి, జేఎస్ యాదవ్, కమల, తేజస్వి, రాజేష్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులు బొబిలి సురేందర్ రెడ్డి, లడ్డురెడ్డి, శ్రీశైలం యాదవ్, సందీప్, సురేందర్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం కాలనీవాసులు నూతన సీసీ రోడ్లపై సంబరాలు నిర్వహిస్తూ అభివృద్ధి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి




**బషీరాబాద్ మే 20 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండలం గొట్టిగ కాలాన్ గ్రామానికి చెందిన బోయిని శ్రీనివాస్ అనారోగ్య కారణంతో మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి అంత్యక్రియలకు 3000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొత్తూరు మాణిక్ రావు, కొత్తూరు నర్సింలు, బోయిని శ్రీనివాస్, బోయిని రాజు, ద్యావరిఈరప్ప గ్రామ పెద్దలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే మంచి భవిష్యత్తు

**–10వ తరగతి విద్యార్థిని అభినందించిన ఆర్యవైశ్య కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్**

**తాండూరు మే 20 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం కరణ్ కోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో2025- 2026 విద్యా సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో సిహెచ్ యాదమ్మ అనే విద్యార్థిని 564 మార్కులు సాధించింది. హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో




జరిగిన కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత ద్వారా విద్యార్థినిని సన్మానించి ప్రత్యేక జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని యాదమ్మ అందరికీ ఆదర్శమన్నారు. ఇదే ఉత్సాహంతో ఉన్నత చదువులు అభ్యసించి ఉన్నత స్థాయికి



రావాలని ఆకాంక్షించారు. తాండూర్ నియోజకవర్గ స్థాయిలోనే ఓ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఇంతటి ఉత్తమ ఫలితాలు సొంతం చేసుకోవడం గర్వకారణం అన్నారు. దీంట్లో విద్యార్థి తల్లిదండ్రుల పాటు ఉపాధ్యాయుల పాత్ర కీలకమైంది అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త కోదండరాం, గణిత ఉపాధ్యాయుడు వీరేశం, ఫౌండేషన్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్ లో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

**– చౌదర్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి**




**తలకొండపల్లి, మే20 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం అభినందనీయమని చలివేంద్రం వద్ద చౌదర్పల్లి బుధవారం గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన సందర్భంగా (రాగి అంబలి)పంపిణి చేయడం జరిగింది.వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసు తో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్,విజయ్ యాదవ్,సుదర్శన్,సదక్,కృష్ణ య్య,పారిశుద్ధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో స్వచ్ఛందంగా బందు పాటించిన మెడికల్ షాపుల యాజమాన్యం

**– ఆన్‌లైన్ మందుల విక్రయాలకు నిరసనగా ఫార్మసిస్టుల ఆందోళన**

**తలకొండపల్లి,మే 20 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలో మెడికల్ షాప్ల యాజమాన్యం స్వచ్ఛందంగా బుధవారం బందుకు పిలుపునిచ్చారు. ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు,ఇంటికే మందుల డెలివరీ సేవలను వ్యతిరేకిస్తూ ఈ బంద్‌కు పిలుపునిచ్చారు.దేశంలోని వేలాది ఫార్మసిస్టులు,మెడికల్ షాప్ యజమానుల యజమాన్యం బందుకు పిలుపునిచ్చినట్టు తలకొండపల్లి ఆర్ఎంపి డాక్టర్ల సంఘం అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు. ఫార్మసీ వ్యాపారుల అభిప్రాయం ప్రకారం, ఆన్‌లైన్‌లో నియంత్రణ లేకుండా మందులు అమ్మడం వల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే అవకాశం ఉందని అంటున్నారు.ముఖ్యంగా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ అవసరమైన మందులు కూడా సులభంగా అందుబాటులోకి రావడం ఆందోళన కలిగిస్తోందని




పేర్కొన్నారు. అలాగే చిన్న చిన్న మెడికల్ షాపుల వ్యాపారం తీవ్రంగా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ బంద్ నేపథ్యంలో బుధవారం చాలా ప్రాంతాల్లో మెడికల్ షాపులు బందుకు పిలుపునిచ్చినట్లు తలకొండపల్లి ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం అధ్యక్షులు తుమ్మ రమేష్ తెలిపారు.

## గోవుల అక్రమ విక్రయాలు అరికట్టాలి

**– బబ్బుగూడకు వెళ్తుండగా భజరంగ్ దళ్ నేతల ముందస్తు అరెస్టు**

**– గోమాత సంరక్షణ కోసం ముందుకు రావాలని పిలుపు**

**చేవెళ్ల, మే 20(ప్రజా జ్యోతి):** గోమాత అక్రమ విక్రయాలను ప్రభుత్వాలు అరికట్టాలని చేవెళ్ల బజరంగ్దళ్ నాయకులు డిమాండ్ చేశారు. బబ్బుగూడ గోవుల సంతలో జరుగుతున్న అక్రమ గోవుల కొనుగోలు, అమ్మకాలపై నిరసన తెలిపేందుకు బయలుదేరిన భజరంగ్ దళ్ నాయకులను పోలీసులు బుధవారం



ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు బబ్బుగూడకు తరలివస్తుండటంతో పలుచోట్ల పోలీసులు అడ్డుకున్నారు. చేవెళ్ల మండలానికి చెందిన రాష్ట్ర గోరక్షణ సభ్యుడు రాఘవేందర్, మాజీ అధ్యక్షుడు పట్లోళ్ల ధనుష్ రెడ్డి, టౌన్ అధ్యక్షుడు అనిల్ ముదిరాజ్, ధర్మప్రచారక్ రాఘవేందర్ చారి, మండల అధ్యక్షుడు శివకుమార్ ముదిరాజ్ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. భజరంగ్ దళ్ నాయకులు మాట్లాడుతూ.. గోవుల అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గోమాత సంరక్షణ కోసం ప్రతి హిందువు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాలను తనిఖీ చేసి అక్రమ రవాణాను అడ్డుకోవాలని కోరారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**– వికారాబాద్‌లో విషాదం**

**వికారాబాద్ ప్రతినిధి, మే20( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా ఆలంపల్లి గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన డాకి వెంకటేశం (33), వృత్తి వ్యవసాయం, అప్పుల బాధను భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. మే 19, 2026 సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని వేళ వెంకటేశం ఇంటి ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ప్రాణాలు



తీసుకున్నాడు. మేస్త్రి పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తండ్రి నారాయణ, తల్లి, భార్య కలిసి ఇంట్లోకి వెళ్లి చూడగా వెంకటేశం ఉరేసుకుని మృతి చెందినట్లు గుర్తించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రజలకు విజ్ఞప్తి: ఈ ఘటన నేపథ్యంలో వికారాబాద్ సీఐ రఘు కుమార్ మాట్లాడుతూ "ప్రపంచంలో ఎవరికి లేని సమస్యలు మనకు రావు. జీవితంలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో మాట్లాడి పరిష్కార మార్గాలు వెతకాలి. ఎవరూ ఆత్మహత్యలు చేసుకునే నిర్ణయానికి రావద్దు" అని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పేదవారికి అధిక వడ్డీతో డబ్బులు ఇచ్చి ఒత్తిడి చేసి ఆత్మహత్యలకు ప్రేరేపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్ , మే 20: (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తన చేతుల మీదుగా పంపిణీ చేశారు. పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

డివిజన్ వారీగా లబ్ధిదారులకు అందించిన సహాయం వివరాలు ఇవి:



మచ్చ బొల్లారం డివిజన్
సీతా లక్ష్మి -- 9,500
అల్వాల్ డివిజన్
నిహారిక -- 31,500
గోవింద్ రాజ్ -- 60,000
శ్రీలక్ష్మి -- 60,000
వెంకటాపురం డివిజన్
ప్రియ అగర్వాల్ -- 42,500
నరసింహ -- 40,500
గౌతం బాబు -- 60,000
జ్యోతి వెంకటేష్ -- 19,000
వడ్ల పనింద్ర చారి -- 48,000
నేరేడ్మెట్ డివిజన్
శశి కుమార్ -- 29,000
విజయ్ భాస్కర్ రెడ్డి -- 23,000
విశాలాక్షి -- 60,000
ప్రమీల -- 60,000
షకీరా బి -- 27,500
శిరీష -- 31,000
బాల గోవింద్ -- 60,000

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలబడేలా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సహాయం అందిస్తున్నామని తెలిపారు. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జీకే హనుమంతరావు, అనిల్ కిషోర్ గౌడ్, జేపీసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, కారం చాంద్, చిందం శ్రీనివాస్, శంకర్ రావు, శివ గౌడ్, సాయి గౌడ్, సుమన్ గౌడ్, శరణ గిరి, రాజేష్ గౌడ్, నవీన్ రాజు, కుమార్, గంగాధర్, ప్రశాంత్ రెడ్డి, విక్రమ్ శోభ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల ఏర్పాటు, రేషన్ కార్డుల జారీపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్ మే 20 (ప్రజా జోతి):** మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈరోజు అసిస్టెంట్ సివిల్ సప్లై ఆఫీసర్ సంధ్య ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారినిమర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన మేడ్చల్–-మల్కాజ్‌గిరి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల సుధీర్ బాబు గారి ఆదేశాల మేరకు రేషన్ షాపుల ఏర్పాటు, రేషన్ కార్డుల జారీ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే ప్రదేశాల్లో కొత్త రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. అలాగే రేషన్ కార్డు దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసి, అర్హులైన పేద ప్రజలకు త్వరితగతిన రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా పౌర సరఫరాల సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రతి అర్హ కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, తోట నరేందర్ రెడ్డి, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, రేషన్ డీలర్ సభ్యులు బాల్‌రెడ్డి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్







**బషీరాబాద్ మే 20 ప్రజాజ్యోతి :**బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ సందర్శించి తనిఖీలు చేపట్టారు. ధాన్యాన్ని పరిశీలించి రైతులకు ఇబ్బంది లేకుండా, వారికి కావలసిన గోనేసంచులు, తూకాలలో మోసం జరగకుండా చూడాలని సూచించారు. వడ్లు తడవకుండా రైతులకు తాడిపత్రి లు ఏర్పాటు చేయాలని సూచించారు. దళారులను నమ్మొద్దని రైతులకు తెలియజేయడం జరిగింది. వచ్చిన వరి ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా వెంటవెంటనే మిల్లులకు పంపియాలని అక్కడున్న ఐకెపి అధికారులకు సూచించారు. ఈ వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాలకృష్ణ, ఐకెపి సిబ్బంది సీసీఅంపయ్య, జైయరాం, బాబురావు, గ్రామ పెద్దలు,వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి అండగా అనిల్ కిశోర్ గౌడ్

– తక్షణ సాయంగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత

**అల్వాల్, మే 20 (ప్రజా జ్యోతి):** కనాజిగూడ డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు అమృత గారి నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇంటి సామగ్రి పూర్తిగా దగ్ధమై భారీ నష్టం సంభవించింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే స్థానిక నాయకుడు అనిల్ కిశోర్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యత అని అనిల్ కిశోర్ గౌడ్ పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని హామీ ఇచ్చారు. అగ్నిప్రమాదం కారణంగా ఇంట్లోని





గృహోపకరణాలు, వస్త్రాలు, ఇతర సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు కూడా ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తూ బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు. వెంటనే స్పందించి సహాయం అందించిన అనిల్ కిశోర్ గౌడ్ సేవాభావాన్ని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, విజయశేఖర్, రాజు తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి పరామర్శలు తెలిపారు. పార్టీ నాయకులు మరియు స్థానికులు కలిసి కుటుంబానికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# కౌకూరులో డ్రైనేజీ, రోడ్డు సమస్యలపై కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక దృష్టి

– ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం : స్థానికుల అభినందనలు

**అల్వాల్ మే 20 (ప్రజా జ్యోతి):** మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మరియు సోషల్ యాక్టివిస్ట్ మైనంపల్లి హనుమంతరావు అన్న గారి మార్గదర్శకత్వంలో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు కౌకూరు ప్రాంతంలోని కింది బస్తీని సందర్శించి అక్కడ నెలకొన్న డ్రైనేజీ మరియు పారిశుద్ధ్య సమస్యలను పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా తెలుసుకుని సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కింది బస్తీలో డ్రైనేజీ పొంగిపొర్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని పేర్కొన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా డ్రైనేజీ సమస్యను పరిష్కరించడం జరిగిందని, శాశ్వత పరిష్కారంగా 600 ఐ×ూా డ్రెయిన్ లైన్ నిర్మాణంపై సంబంధిత అధికారులతో చర్చించినట్లు వెల్లడించారు. ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం కలిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.



అలాగే యాప్రాల్ డివిజన్ ఎంఎంసీ ఇంజినీరింగ్ సెక్షన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్ గారితో కలిసి భర్నాపేట్ నుండి కౌకూరు మెయిన్ రోడ్ వరకు యూనియన్ బ్యాంక్ సమీపంలో జరుగుతున్న రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించారు. రోడ్డు వెడల్పు పెంపు, సరైన స్లోప్స్ నిర్వహణ, ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా రాకపోకల మార్గాలను విస్తరించడం వంటి అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు.

ప్రస్తుతం ఆ ప్రాంతంలో భారీ ట్రాఫిక్ సమస్య నెలకొంటున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి మన్నిక, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బీటీ రోడ్డుకు బదులుగా సీసీ రోడ్డు నిర్మాణంపై ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు పేర్కొన్నారు. స్థానిక ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నాయకుల స్పందనపై స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాప్రాల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శివరాజ్ గారు, గోమారం అంజిరెడ్డి గారు, సామల రాజిరెడ్డి గారు, కిరణ్ గారు, రాజ్‌కుమార్ గారు మరియు నవీన్ కుమార్ గారు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి స్టేషన్ లో ఏసీబీ రైడ్స్.. లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ ఐ నందిత

– లంచం ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ ని ఆశ్రయించిన బాధితుడు

– పోలీస్ స్టేషన్లో లంచం తీసుకుంటుండగా నేరుగా పట్టుకున్న ఏసీబీ అధికారులు

**హైదరాబాద్ మే 20 ( ప్రజా జ్యోతి ) :** సికింద్రాబాద్ పరిధిలోని బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు రైడ్స్ నిర్వహించారు. 2026 మే 20న నిర్వహించిన ఈ రైడ్స్ లో ఎస్సై నందిత లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.ఏసీబీ డీస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సోదాల్లోఎస్సై నందితను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు చెప్పిన వివరాల ప్రకారం.. ఓ బాధితుడి కేసు విషయంలో లంచం ఇస్తేనే కేసు ముందుకు వెళ్లేందుకు సహకరిస్తానని ఎస్సై నందిత చెప్పారు. స్టేషన్లో ఉన్నతాధికారులకు నచ్చ చెబుతానంటూ 30 వేల రూపాయలు డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఏసీబీ అధికారుల సూచనల మేరకు బాధితుడు లంచం ఇచ్చాడు. ఈ క్రమంలో 30 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా



నిఘా ఉంచి ఏసీబీ అధికారులు మహిళా ఎస్సై నందితను డైరెక్ట్ గా పట్టుకున్నారు.. ఈ వ్యవహారంలో సీఐ తో పాటు మరికొంత మంది సిబ్బందిని విచారించారు ఏసీబీ అధికారులు. వారి ప్రమేయం లేదని తెలియడంతో నందిత క్యాబిన్ తో పాటు ఇతర పత్రాలను తనిఖీ చేసి కీలక ఆధారాలు సేకరించారు.

ఏం జరిగిందంటే.. ప్రేమ వివాహం చేసుకున్న బాధితుడు, ప్రేమించిన అమ్మాయితో ఉండడానికి ఇటీవలే పోలీసులు ఆశ్రయించాడు. అబ్బాయి తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదంటూ ఎస్ఐ నందిత , అబ్బాయిని పోలీస్ స్టేషన్ కు పిలిపించారు. టేబుల్ పైన డబ్బులు పెడితేనే కేసులు పరిష్కరిస్తానంటూ బాధితుడు అభిషేక్ కు బెదిరించారు. డబ్బులు ఇవ్వనంటూ అభిషేక్ వెళ్లిపోవడంతో.. అబ్బాయికి అమ్మాయికి మధ్య గొడవ పెట్టించి, అమ్మాయిని కొట్టాడంటూ అభిషేక్ పై కేసు నమోదు చేసి జైలుకు పంపించారు ఎస్సై నందిత. బాధితుడు జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా డబ్బులు ఇవ్వాలంటూ పిలిచి బెదిరించడంతో.. వెంటనే ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు అభిషేక్ 30 వేల రూపాయలు లంచంగా ఇస్తుండగా, ఎస్సై నందితను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. చేతులకు టెస్ట్ చేయగా పాజిటివ్ రావడంతో అదుపులోకి తీసుకొని విచారిస్తున్న అధికారులు .

# కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

– వికారాబాద్ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు సువర్ణావకాశం

– జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి జయపాల్ రెడ్డి

**వికారాబాద్ ప్రతినిధి, మే 20(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాకు చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగ విద్యార్థులకు ఉన్నత విద్యలో ముందడుగు వేసేందుకు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ గొప్ప అవకాశాన్ని కల్పించింది. 2026-27 విద్యా సంవత్సరానికి కార్పొరేట్ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎం. జయపాల్ రెడ్డి తెలిపారు. 10వ తరగతి వార్షిక పరీక్షల్లో కనీసం 7.0 సీజీపీఏ లేదా 400 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు మాత్రమే అర్హులు. ఈ ప్రవేశాలు పూర్తిగా మెరిట్ ఆధారంగా సిజిజి ఆన్‌లైన్ ఆటోమేటిక్ సిస్టమ్ ద్వారా నిర్వహించబడతాయి. దరఖాస్తుల స్వీకరణ మే 20, 2026 నుండి జూన్ 5, 2026 వరకు కొనసాగుతుంది. అర్హులైన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ఝఝ.వశ్రీఖఅస్త్రుఖువజూఖుం.ఎస్త్రస్త.స్త్రశీజ.ఱఅ? ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. అవసరమైన పత్రాలు దరఖాస్తు సమయంలో క్రింది పత్రాలు సమర్పించాలి: ఆదాయ, కుల, నివాస ధృవీకరణ పత్రాలు (మీ సేవా ద్వారా పొందినవి మాత్రమే) పాస్‌పోర్ట్ సైజు ఫోటో మొబైల్ నంబర్, ఇమెయిల్ ఐడి 10వ తరగతి మార్కుల మెమో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికేట్లు (తెలంగాణలో చదివి ఉండాలి) హాస్టల్ బోనఫైడ్ (ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మాత్రమే) బి ఏ ఎస్, హెచ్ పి ఎస్, తోపాటు సీబీఎస్ఈ విద్యార్థులు సంబంధిత జిల్లా అధికారుల ద్వారా తమ వివరాలు నమోదు చేసుకోవచ్చు. జిల్లాలోని అర్హులైన ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు కోరుతున్నారు. మరిన్ని వివరాలకు 9908690240 నంబర్‌ను సంప్రదించవచ్చు.

## నేడే సరస్వతీ అంత్య పుష్కరాల ప్రారంభం

**కంచి స్వామిా శ్రీ విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం**

**హైదరాబాద్ :** కాళేశ్వరం వద్ద జరిగే సరస్వతీ అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను చేసింది. పుష్కర స్నానాలు మే 21 వ తేదీ నుండి 12 రోజుల పాటు (జూన్ 1 వరకు) జరగనున్నాయి. ఈ పుష్కరాలకు 30 నుండి 40 లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. గత సంవత్సరం జరిగిన సరస్వతీ ఆది పుష్కరాల సందర్భంగా జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ అంత్య పుష్కరాలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలను చేపట్టింది. ప్రస్తుత వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని పుష్కర ఘాట్ వద్ద కాయర్ మ్యాట్లు, చలువ పందిళ్లు, ఓ. ఆర్.ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పుష్కర ఘాట్ పరిసరాల్లోని 23 ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్, బీ.టి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పుష్కరాల పనుల కోసం ప్రభుత్వం రూ. 30.63 కోట్ల నిధులను కేటాయించింది. కంచి స్వామి విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లచే తొలి పుష్కర స్నానం పుష్కరాల తొలిరోజైన 21 వ తేదీ తెల్లవారు జామున 5.43 గంటలకు కంచి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ, రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా లు పుష్కర స్నానం చేసి అంత్య పుష్కరాలను లాంఛనంగా ప్రారంభిస్తారు. 21 వ తేదీ నుండి జూన్ 1 వతేదీ వరకు ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజీ ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారు. ప్రతీరోజూ ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. పుష్కర స్నానాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం 90 షటిల్ బస్సులను ఏర్పాటు చేశారు. రెస్క్యూ బృందాలతోపాటు ప్రత్యేక శిక్షణ పొందిన 100 మంది గజ ఈతగాళ్లను సరస్వతీ ఘాట్, నదీ ప్రాంతంలో నియమించారు.

## ఎండ తీవ్రత నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని సీఎస్‌కు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు**

**హైదరాబద్:** తీవ్రమైన వడ గాలులు, ఎండ తీవ్రతపై వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండనున్నందున ఆయా జిల్లాల అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు తగిన సంఖ్యలో అందుబాటులో ఉంచాలని, తాగు నీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఎం ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మొదలు జిల్లా ఆసుపత్రుల వరకు వైద్యారోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బతో ఎవరైనా ఆసుపత్రుల్లో చేరితే తగిన వైద్య సహాయం అందించాలని సీఎం ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం ప్రయాణాలు చేయకుండా ఉండాలని సీఎం సూచించారు. ఆయా జిల్లాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు..!

## ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ నిర్వహించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ :** స్టేషన్ అధికారులు పారదర్శకంగా ఫిర్యాదుల విచారణ నిర్వహించి భాదితులకు బాసటగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. వరంగల్ సీపీ బుధవారం ఈస్ట్ జోన్ పరిధిలోని చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు చేశారు. ఈ ఉదయం చెన్నరావుపేట పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ పోలీస్ కమిషనర్ కు మొక్కలను అందజేసి స్వాగతం పలికారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్, ఐటీ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పనితీరును సీపీ సిబ్బందిని పని తీరును అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులతో పాటు, రౌడీ షీటర్లు, అనుమానితుల రికార్డులు, ప్రస్తుతం పెండింగ్ కేసుల రికార్డ్ లకు సీపీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి కానిస్టేబుల్ గ్రామాలను సందర్శించి శాంతి భద్రతలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, ప్రతి గ్రామస్తుడు తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించే విధంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని, అక్రమ ఇసుక రవాణా, పాఠశాలల పరిసరాల్లో పోగాకు ఉత్పత్తుల విక్రయాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహారించాలని పోలీస్ కమిషనర్ అధికారులు, సిబ్బందికి తెలిపారు. ఈ తనిఖీలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్ చిన్నరావుపేట, నెక్కొండ ఎస్. ఐలు రాకేష్ రెడ్డి, మహేందర్ వున్నారు.

## కొనుగోలు కేంద్రాలలో నిలిచి ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**అధికారుల నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలలో జాప్యం**

**భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇంచార్జ్ వేణుగోపాల్ రెడ్డి.**

**హుస్నాబాద్ :** అక్కన్నపేట మండలం నుండి దాదాపు 60 ట్రాక్టర్లు ఐకెపి,సొసైటీ కేంద్రాల నుండి వచ్చిన ధాన్యం దాదాపు నాలుగు రోజుల నుండి మార్కెట్ యార్డ్ లోకి వచ్చిన ధాన్యాన్ని కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో కొనుగోలు ఆలస్యం అవుతుందని, కేవలం15 మందిని హమాలీలను పెట్టి అన్లోడ్ చేయడం వల్ల ట్రాక్టర్ యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఇన్చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. వారు మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యంతోనే ధాన్యం కొనుగోలు ఆలస్యం జరుగుతుందని, మార్కెట్ యార్డ్ లోకి ధాన్యం తీసుకువచ్చే వాహనాలకు సెక్యూరిటీ లేకుండా పోతున్నదని ధాన్యం లోడింగ్ లో ఉండి రోజుల కొలది వాహనాలు నిలిచి ఉండడంతో వాహనాల నుండి జాకీలు, కవర్లు దొంగతనానికి గురవుతు న్నాయని ట్రాక్టర్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అధిక లోడుతో వాహనాలు నిలిచి ఉండడంతో టైర్లకు హెయిర్ వచ్చి టైర్లు పగిలిపోయే అవకాశాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కాంట్రాక్టు తీసుకున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యమైన సమాధానం చెబుతున్నారని, ఇష్టముంటే హమాలీలను ఉంచుతాము లేకుంటే ఈ హమాలీలను తీసుకెళ్తామని బహటంగా చెప్తున్నారన్నారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాలు జిల్లా కలెక్టర్ కు,స్థానిక రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఏమాత్రం పట్టించుకోక పోవడం పై పట్టించుకోవడం పట్ల, రైతులపై కలెక్టర్ రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతుందని అన్నారు. ఇప్ప టికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించు కోని హుస్నాబాద్ లో ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని,నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా పౌర సరఫరాల అధికారి, కలెక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో జరుగుతున్న నిర్లక్ష్యపు కాంట్రాక్టర్ పై చర్యలతో పాటు, దాదాపు మూడు నాలుగు రోజుల నుండి అక్కన్నపేట మండలం నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని లేనిచో భారతీయ కిసాన్ సాంగ్ డివిజన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనచేపడతామని కవ్వ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరించారు.

# కాశీంపూర్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

**బషీరాబాద్ మే 20 ప్రజా జ్యోతి:** బషీరాబాద్ మండలంలోని కాశీంపూర్ ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో ధాన్యం కొనుగోలు ఇబ్బందులపై ఆరా తీశారు. ధాన్యం బస్తాలు రాశుల వద్దకు వెళ్లి స్వయంగా శాతాన్ని కలెక్టర్ పరిశీలించారు. రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. బస్తకు 43 కిలోల వరకు తూకాలు వేస్తున్నారని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్యాడ్ క్లీనర్ పడితే ప్రభుత్వం నిబంధనల ప్రకారం 43 కిలోల 600 గ్రాములు బస్తకు దాన్యం తూకం వేస్తారని అన్నారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అందుతున్న సౌకర్యాలు వడ్ల తుకము ప్రక్రియ అమాలీల పనితీరు, వడ్ల తేమ తదితరి అంశాలను పరిశీలించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు ఆదేశించి తేమ శాతం పరిశీలన తార్పాలిన్ల ఏర్పాటు తాగునీటి సదుపాయాలు వంటి అంశాలను ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సమయానికి మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు రికార్డ్లను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులకు వరి కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వ భూమిని కేటాయించాలని, ధాన్యం కోసం గోదం కూడా కట్టించాలని వికారాబాద్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శంకరప్ప కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అక్కడే ఉన్న ఎమ్మార్వోను పిలిచి ఇట్టి విషయంపై భూమి చూపించి వెంటనే పరిష్కారం అయ్యేటట్లు చూడాలని ఎమ్మార్వోకు ఆదేశించడం జరిగింది. ఇట్టి విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించడం జరిగిందని శంకరప్ప తెలిపారు. కాశీంపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి కట్టిన వారికి బిల్లులు వస్తున్నాయా లేదా హౌసింగ్ అధికారులను అని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వ్యవసాయ అధికారులతో ఫార్మార్ రిజిస్ట్రేషన్ పై సమీక్షించారు. ఏమేరకు మండలంలో ఫార్మార్ రిజిస్ట్ జరిగిందని వ్యవసాయ అధికారులను అడిగారు. ఈ నెల ఆఖరి వరకు వంద శాతం పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిడి శ్రీనివాస్, డిపి కొమరయ్య, శేఖర్, తహసిల్దార్ సాహిదా బేగం, ఎంపీడీవో, సంపత్ కుమార్, హౌసింగ్ అధికారులు ఏపీఎం పద్మారావు, గ్రామ సర్పంచ్, హరిత రాఘవేందర్, ఉప సర్పంచ్,ఏవో, ఏ ఈ ఓ సౌమ్య, సీసీ కృష్ణ, శంకరప్ప, బాలకృష్ణ, నర్సింలు, జిపిఓ,ఐకెపి గ్రామ సంఘం అధ్యక్షురాలు మంగమ్మ, కార్యదర్శి అరుణమ్మ పద్మ, సునీతమ్మ, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించవద్దు

**కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**జగిత్యాల:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉన్న శక్తి రైస్ మిల్, అంతర్గాం, మోరపల్లి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను, మేడిపల్లి మండలంలోని సురభి సూర్య రైస్ మిల్, మాచాపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలన కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ప్యాడి ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియ, లోడింగ్ అన్‌లోడింగ్ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను, మిల్లర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిల్లుల వద్ద ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, కోరుట్ల ఆర్డీవోలు మధు సూదన్, జివాకర్ రెడ్డి, డి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేను ఎలాంటి వాడ్నో... అందరికి తెలుసు

**హైదరాబాద్ :** నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు. తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చింది, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.



**రెండు కుటుంబాలు కలిసి మాట్లాడుకోవాలి**

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టు కావడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఈ కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వివాదంతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కేసు పూర్తిగా రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవ అని ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రాకేశ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తమకు వచ్చిన కొన్ని వీడియోల ప్రకారం ఆ రెండు కుటుంబాల మధ్య ఎంత సాన్నిహిత్యం ఉందో అర్థమవుతుందని చెప్పారు. బాధిత అమ్మాయి తల్లి భగీరథ్‌కు ఎంతో ప్రేమగా గోరు ముద్దలు తినిపించిన దృశ్యాలు ఆ వీడియోల్లో ఉన్నాయని ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే బాధిత అమ్మాయే స్వయంగా భగీరథ్‌ను కారులో తీసుకెళ్లినట్లు తెలిపారు. వారిద్దరూ చిన్నప్పటి నుంచి బావమరదళ్లలా కలిసి తిరిగారని, కలిసి పెరిగారని పేర్కొన్నారు. ఆ రెండు కుటుంబాలు కలిసి శ్రీశైలం, అరుణాచలం వంటి ప్రముఖ తీర్థయాత్రలకూ వెళ్లారని రాకేశ్ రెడ్డి వివరించారు. అంత బాగా ఉన్న సంబంధాలు ఎక్కడో తేడా కొట్టాయని, అందుకే ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. రాజకీయ నాయకుల కుటుంబాలకు బండి భగీరథ్ అంశం ఒక గుణపాఠం లాంటిదని అభిప్రాయపడ్డారు. చివరకు ఈ కేసును ఆ రెండు కుటుంబాలు కలిసి కూర్చొని పరిష్కరించుకుంటాయని తాను భావిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యూత్ లీడర్షిప్ సదస్సు

**నిర్మల్ :** "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్ గాంధీ సాంకేతిక శిక్షణ కేంద్రం (ఐటిఐ) లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం జరిగింది. "యూత్ లీడర్ షిప్ సమ్మిట్" అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పలువురు అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం యువతలో నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని, దేశ రాజకీయాల్లో యువత పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. యువజన, క్రీడల శాఖ ద్వారా యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమ్మిట్ సందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస, చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ నరసింహారెడ్డి, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఐటీఐ కన్వీనర్ కోటిరెడ్డి, ప్రిన్సిపల్ కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కసారి మోసం చేస్తే జీవితాంతం క్షమించకూడదా?

తెలిసో తెలియకో ఏదో ఒకసారి చీటింగ్ చేస్తే తప్పేం కాదంటోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. అలా అని మోసం చేయడాన్ని తాను సమర్ధించడం లేదని చెప్తోంది. రకుల్ కథానాయికగా నటించిన తాజా చిత్రం 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఇటీవల రిలీజైన ఈ హిందీ సినిమా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా రాబట్టింది. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆయుష్మాన్ ఖురానా, హీరోయిన్లు సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు పార్ట్‌నర్ మోసం చేస్తే ఒప్పుకుంటారా? అన్న ప్రశ్నకు ముగ్గురూ విభిన్నంగా స్పందించారు. మొదటగా సారా అలీ ఖాన్.. మోసం చేయడం సరికాదు, కానీ మోసం జరిగితే మాత్రం కచ్చితంగా సారీ చెప్పాలి అంది. దానికి రకుల్ కూడా అవునని వంత పాడింది. అయితే ఆయుష్మాన్ ఖురానా మాత్రం పెళ్లయ్యాక ప్రత్యేక షరతులుంటాయి. ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి, దానికి బాధపడుతూ నిజాయితీగా సారీ చెప్పినప్పుడు క్షమించేయడమే ఉత్తమం. మనిషన్నాక చిన్నపాటి పొరపాట్లు చేస్తూనే ఉంటాడు. వాటిని పెద్దగా చూడకూడదు. అయితే పొరపాట్లు చేయడమే పనిగా పెట్టుకోవడం మాత్రం సరికాదు అన్నాడు. అలాగైతే ఒకసారి చీట్ చేస్తే క్షమించేయొచ్చా? అని సారా అడగ్గా కుదరదని రకుల్ బదులిచ్చింది. కానీ, అంతలోనే మళ్లీ మాట మార్చేసింది. 'ఎవరైనా అనుకోకుండా పొరపాటు చేస్తే మాత్రం క్షమించేయొచ్చు. ఎందుకంటే జీవితం చాలా పెద్దది. ఒక్క పొరపాటు చేసినందుకు జీవితాంతం అవతలి వ్యక్తిని క్షమించకుండా ఉండటం కరెక్ట్ కాదు. అలా అని ఇది నా జీవితానికి, నా భర్తకు వర్తించదు' అని రకుల్ పేర్కొంది.

# బర్త్‌డే రోజు తారక్ స్పెషల్ పోస్ట్.. వాటిని పరిచయం చేస్తూ..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో కొత్త అతిథులు వచ్చి చేరాయి. రెండు అందమైన రామచిలుకలు తారక్‌తో కలిసి ఆడుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ తన బర్త్‌డే (మే 20) సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వాటికి అసాహి, యూహి అని పేర్లు పెట్టినట్లు తెలిపాడు. ఇవి జపనీస్ పేర్లు. అసాహి అంటే సూర్యోదయం, యూహి అంటే సూర్యాస్తమయం అని అర్థం. జపాన్ దేశంపై తనకున్న ప్రేమతోనే పెంపుడు పక్షులకు జపనీస్ పేర్లు పెట్టినట్లు వెల్లడించాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

**తారక్ కెరీర్ మొదలైందిలా..**

దివంగత నటుడు ఎన్టీరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. తాత ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్రలో బాలనటుడిగా తొలిసారి తెరపై కనిపించాడు. నిన్ను చూడాలని చిత్రంతో హీరోగా మారాడు. స్టూడెంట్ నెం.1, ఆది, అల్లరి రాముడు, సింహాద్రి, ఆంధ్రావాలా, యమదొంగ, అదుర్స్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, ఆర్‌ఆర్‌ఆర్.. ఇలా అనేక హిట్ చిత్రాల్లో నటించాడు.

**సినిమా**

చివరగా తెలుగులో దేవర: పార్ట్ 1తో హిట్ అందుకున్నాడు. హృతిక్ రోషన్ వార్ 2 మూవీతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానుంది. అలాగే తారక్ చేతిలో దేవర 2 కూడా ఉంది.



# ఆకట్టుకునేలా 'రమణి కళ్యాణం' ట్రైలర్

ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి ఓ మూవీ 'రమణీ కళ్యాణం'. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో ఆకట్టుకోగా ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. సంజన ఆర్జే ఒ సింగర్. తనకి చుపులేదు. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ ఎలా పుట్టింది? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహించారు. సూర్య వశిష్ట, దీప్శిక చంద్రన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 'కోర్ట్' ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ రాశారు. మే 22న అంటే ఈ శుక్రవారమే సినిమా థియేటర్లలోకి రానుంది.

# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!



ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం. ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!



# చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి ఢిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ ఢిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com